

# తెలుగు ప్రజల ఆరాధ్య దైవం
# స్వర్గీయ నందమూరి తారక రామారావు

**తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి**

**కడప జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కానాల మల్లికార్జున రెడ్డి**





**బ్రహ్మంగారిమఠం జనవరి 18 ఆంధ్ర వార్త :** నందమూరి తారకరామారావు ఆయన జీవితం, రాజకీయం మరియు తెలుగు ప్రజలపై ఆయన చూపిన ప్రభావం తెలుగు గుండెల్లో చెరగని ముద్ర విశ్వవిఖ్యాత నటసార్వభౌమ ఎన్టీఆర్ 30వ వర్ధంతి సంధర్బంగా టీడీపీ నాయకులు బ్రహ్మంగారిమఠం టిడిపి పార్టీ కార్యాలయంలో లో ఘనంగా ఎన్టీఆర్ 30 వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మంగారిమఠం టిడిపి నాయకులు మాట్లాడుతూ తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసిన మహనీయుడు, పేదల పెన్నిధి నందమూరి తారక రామారావు గారి 30వ వర్ధంతి నేడు.ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన వేసిన అడుగులు, సాధించిన విజయాలు నేటికీ కోట్లాది మందికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని వెండితెర సినిమా రంగంలో ఎన్టీ రామారావు ఒక ధ్రువతార. పౌరాణిక పాత్రల్లో ఆయనను మించిన వారు లేరంటే అతిశయోక్తి కాదన్నారు శ్రీకృష్ణుడు, రాముడు, వేంకటేశ్వరస్వామి పాత్రల్లో ఆయనను చూసి ప్రజలు నిజమైన దేవుడిలా ఆరాధించారని కంసుడు, రావణుడు, దుర్యోధనుడు వంటి ప్రతినాయక ఛాయలున్న పాత్రలకు కూడా ఆయన ఒక కొత్త హుందాతనాన్ని తెచ్చారన్నారు.సామాజిక సమస్యలపై పోరాడే యువకుడిగా ఎన్నో సినిమాల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపారు. 'తెలుగువారి ఆత్మగౌరవం'1982లో 'తెలుగుదేశం' పార్టీని స్థాపించిన ఎన్టీఆర్, కేవలం 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి భారత రాజకీయ చరిత్రలో ఒక రికార్డు సృష్టించారు. "తెలుగువారి ఆత్మగౌరవం" అనే నినాదంతో ఆయన ఢిల్లీ పాలకుల గడపలను గడగడలాడించిన నాయకుడని కొనియాడారు.ప్రజా సంక్షేమ పథకాలకు ఆద్యుడు నేడు మనం చూస్తున్న అనేక సంక్షేమ పథకాలకు పునాది వేసింది ఎన్టీఆరే.2 రూపాయలకే కిలో బియ్యం: పేదవాడి ఆకలి తీర్చిన అద్భుత పథకం.ఆస్తిలో ఆడబిడ్డలకు సమాన హక్కు కల్పించి మహిళా సాధికారతకు బాటలు వేశారు. మండల వ్యవస్థను ప్రవేశపెట్టి పాలనను ప్రజల చెంతకు చేర్చారు.విద్యుత్, విద్య మరియు వైద్య రంగాల్లో ఎన్నో విప్లవాత్మక మార్పులు తెచ్చారు."మనుషులంతా ఒకటే.. అందరికీ అన్నం పెట్టాలి" అనే నిరాడంబరమైన సిద్ధాంతంతో పనిచేసిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్. ఆయన కేవలం ఒక వ్యక్తి కాదు, ఒక వ్యవస్థ. తెలుగు భాష, సంస్కృతి ఉన్నంతవరకు 'అన్నగారు' మనందరి జ్ఞాపకాల్లో సజీవంగానే ఉంటారని జోహార్ ఎన్టీఆర్ నినాదాలతో ఘనంగా నివాళులర్పించిన కడప జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కనాల మల్లికార్జున రెడ్డి బ్రహ్మంగారిమఠం టిడిపి మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి,సొసైటీ బ్యాంకు చైర్మన్ యల్లటూరు సాంబశివారెడ్డి,పూజ శివ యాదవ్, బి. మఠం టిడిపి ఉపాధ్యక్షులు జయరాములు, మరియు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ 30 వ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు

**మా ఆరాధ్య దైవం చెరగని అభిమానం నందమూరి నటరత్న**







**బ్రహ్మంగారిమఠం జనవరి 18 ఆంధ్ర వార్త :** బ్రహ్మంగారిమఠం ఐదు రోడ్ల సెంటర్ నందు తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఇటుకల ప్రసాద్ గౌడ్, రెడ్లదిన్నె ఖాదర్, ఆవుల దస్తగిరి ఆధ్వర్యంలో 1000 మందికి పైగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మొదటగా నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ సినీ, రాజకీయ రంగాల్లో చేసిన సేవలు అజరామరమని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం ఆయన ప్రవేశపెట్టిన పథకాలు నేటికీ దేశవ్యాప్తంగా అమలవుతున్నాయని తెలిపారు. ఎన్టీఆర్ పేరు సూర్యచంద్రులు ఉన్నంతకాలం ప్రజల గుండెల్లో బతికే ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మంగారిమఠం తెలుగుదేశం పార్టీ ముడమాల పోలిరెడ్డి,యస్. ఆర్ శ్రీనివాసులు రెడ్డి, మలినేని రామయ్య,ఆవుల దస్తగిరి నాయుడు, అదిబోయిన గురయ్య, సారె రామానాయుడు, చిలమల నారాయణ, లింగాల దిన్నె నరసింహారెడ్డి,మల్లె బాలకృష్ణ, మల్లె రమణ, సారె శివరామకృష్ణయ్య, తుర్రా లక్ష్మయ్య, అరవ రఘురామయ్య, బోరెడ్డి పురుషోత్తం రెడ్డి,ఇటికెల ప్రసాద్ గౌడ్,ఇటికెల విజయ్ కుమార్ గౌడ్,బాలగాని నారాయణ, నాగిపోగు గంగయ్య, రెడ్లదిన్నె ఖాదర్,సురేంద్ర, చిలమల ఓబయ్య, చిలమల రవి, మొదలగు వారు పాల్గొన్నారు.

Edited, Printed, Published and owned by S R PALLI RAMESH KUMAR, Printed at vsr publications Kadapa 6/107 B.MATAM-516503, YSR KADAPA, ANDHRAPRADESH Editor :- S R PALLI RAMESH KUMAR Mobile.No :- 9000493179 https://www.andhravartha.in